## ప్రజాసేవకు టీజీవి సంస్థలు ముందుంటాయి



**కర్నూలు న్యూసిటి, మే 18, ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాలు చేయడంలో మా టీజీవి సంస్థలు ముందుంటాయని కర్నూలు నియోజ కవర్గ టిడిపి ఇంచార్జీ, టీజీవి సంస్థల చైర్మన్ టీజి భరత్ అన్నారు. కర్నూలు నగరంలో ఎండోమెంట్ గోశాలలో గ్రానైట్ బండపరువు అవసరమైన నేపథ్యంలో టీజీవి సంస్థల నుండి రూ.5 లక్షలు విరాళం ఇచ్చి టీజి భరత్ గ్రానైట్ బండపరువు వేయించారు. గురువారం ధన్వంతరీ హోమం నిర్వహించి టీజీ భరత్ చేతుల మీదుగా గ్రానైట్ బండపరువు ప్రారంభించారు. వీటి ద్వారా హోమాలు, భజనలు నిర్వహించుకోవడానికి ఎంతో వీలు ఉంటుందని గోశాల నిర్వాహకులు భరత్ దృష్టికి తెచ్చిన వెంటనే ఆయన ఒప్పుకున్నారని గోశాల నిర్వహకులు తెలిపారు. ఈసంద ర్భంగా టీజి భరత్ మాట్లాడుతూ పదిమందికి ఉపయోగపడే ఏకార్యక్రమం అయినా చేసేందుకు మా టీజీవి కుటుంబం ఎప్పుడు ముందుంటుందని గాయ త్రీ గో సేవా సమితి సమన్వయం వల్లే ఇది సాధ్యపడిందన్నారు. ఒక చిన్న గోశాలగా ప్రారంభమైన గాయత్రి గోశాల నేడు దాదాపు 1000 గోవులకు చేరువలో అక్కడ వుండేవిధంగా బ్రహ్మాండంగా నిర్విహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. పదిమందికి మంచి చేయడమే మా కుటుంబ ఉద్దేశ్యమని ఇది అందరు గుర్తించు కోవాలన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ గోసేవ కోసం టీజి భరత్ ఎంతో సహాయం చేస్తున్నారన్నారు. ప్రతినెల రూ.15 లక్షల వరకు ఖర్చు అవుతుంటే సగానికి పైగా భరత్ తరుపున అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో అవోపా నాగేశ్వర్‌రావు, గాయత్రి గోశాల అధ్యక్షులు జగదీష్‌గుప్తా, గౌరవ అధ్యక్షులు విజయ్‌కుమార్, ట్రెజరర్ ఇల్లూరు రాజ్యలక్ష్మీ శ్రీకాంత్, అవోపా సభ్యులు పాల్గొన్నారు.


# కర్నూలు । నంద్యాల వార్త

19 మే, 2023 శుక్రవారం పేజీలు 4


## డిఎస్పీ కార్యాలయని ప్రారంభించిన జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యేలు

**ఎమ్మిగనూరు, మే18 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో ఆదోని రహదారిలో ఉన్న జలవనరుల శాఖ అతిథి గృహంలో ఆధునికరించి నూతనంగా ఏర్పటు చేసిన ఎమ్మిగనూరు పోలీసు సబ్ డివిజన్ కార్యలయాని గురువారం జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్, ఎమ్మెల్యేలు ఎర్రకోట చేన్నకేశవరెడ్డి, మంత్రాలయం బాలనాగిరెడ్డిలు ప్రారంభించారు. అనంతరం ఎస్పీ విజిటింగ్ బుక్‌లో సంతకం చేసి డిఎస్పీ కార్యాలయ ఆవరణంలో మొక్కను నాటారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కార్యాల యనికి సహకరించిన వారికి అభినందనలు తెలిపుతు న్నమన్నారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ జరిగిన తర్వాత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యలు ఉన్నట్లయితే కార్యాలయంలో డిఎస్పీ స్థాయి అధికారికి విన్నవించకోవచ్చున్నారు. ముఖ్యమంత్రి మే 9న జగనన్నకు బెబుదాం అనే కార్యక్రమానికి శ్రీకారం చేశారని వచ్చే స్పందన ఫిర్యదులపై కూడా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అనంతరం ఎమ్మిగనూరు పట్టణ, గ్రామీణ, ట్రాఫిక్ పోలిస్ స్టేషన్‌లను తనీఖి చేశారు. అలగే పోలిస్ క్వాటర్స్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. అడిషనల్ ఏస్పీ అడ్మిన్ డి ప్రసాద్,డిఎస్పీ సీతామయ్య, సిఐలు మధుసుధన్ రావు, శ్రీనివాసులు,ఎరిషావలి, ఎస్ఐలు మస్తాన్‌వలి, శ్రీనివాసులు ఉన్నారు.



# రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, వైన్, మైనింగ్ దోపిడీ కొనసాగుతుంది..!

- -రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుంది
- దీనికి అంతమయ్యేరోజు తొందరలోనే ఉంది
- ఎవరో రాయి వేస్తే వంగలేక దానిపై టెంకాయకొట్టె జగన్‌రెడ్డి అభివృద్ధి ఎక్కడ?
- శిలాఫలకాలను పేర్లుమార్చినంత మాత్రాన అభివృద్ధి అంటారా?
- సేంద్రియ ఎరువుల పెంపకం మా ప్రభుత్వంలో సాధ్యం
- రాయలసీమ ప్రాజెక్టులను సంరక్షిస్తాం
- యువగళం పాదయాత్రలో నారా లోకేష్

**నంద్యాల, మే 18, ప్రభాతవార్త:** కానాల గ్రామంలో రైతులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 3 వేల మంది రైతులు కానాల, గోస్పాడు, ఎం కృష్ణాపురం, జిల్లెల, జూలేపల్లె తదితర గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రశ్నలు సంధించారు. లోకేష్ సమాధానాలు ఇచ్చారు.వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వల్ల ఈప్రాంతంలో భూమి నిస్సారవంతమయిపోతుందని సేంద్రీయ వ్యవసాయంపై ఈప్రభుత్వం వస్తే ఏమిచేస్తుందని రైతు ప్రశ్నించారు. అనంతరం రాయలసీమలో ఉన్న ప్రాజెక్టుల గురించి ఎం కృష్ణాపురం గ్రామానికి చెందిన ఉప్పలపాటి బాలీశ్వర్‌రెడ్డి సుదీర్ఘంగా సమస్యను వివరించారు. సార్ ఈప్రాంతంలో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం వద్ద బ్రిడ్జి కడితే ఈప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుందని రాయలసీమలో జరుగుతున్న నీటి పారుదల ప్రాజెక్టులపై సుదీర్ఘంగా వివరించారు. నారా లోకేష్ మాట్లాడుతూ మీరు సార్ అని అనవద్దని మనువడా అను లేదా లోకేష్ అని పిలువు అని చెప్పడంతో ఆప్రాంతమంతా నవ్వుల వర్షం కురిసింది. రాలయసీమ ప్రాంతాన్ని టిడిపి ప్రభుత ్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఈప్రాంత సమస్యలన్ని పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. నంద్యాల్లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ నంద్యాల ఎమ్మెల్యే శిల్పాపై ఘాటు వ్యాఖ్యాలు చేశారు. మూడువేల ఎకరాల్లో పారిశ్రామిక జోన్‌గా చేసి పేద రైతుల పొలాలను నాశనం చేశారని ఎమ్మెల్యే, ఎంపీ పొలాలు సెఫ్ జోన్‌లో ఉండేవిధంగా చేసుకోవడం వారి అంతర్యమేమిటని ప్రశ్నించారు. రైతులతో ముఖాముఖీ కార్యక్రమంలో రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. లక్షకోట్ల ప్రజాధనాన్ని దిగమింగిన అవినీతి





2లో



నంద్యాల జిల్లాలో యువగళం పాదయాత్ర రసవత్తరంగా ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. గురువారం నంద్యాల నియోజకవర్గ పరిధిలోని కానాల, రైతునగరం, జూలేపల్లె, పసురపాడు గ్రామాల మీదుగా తేళ్ళపూరి రాయపాడు గ్రామాల్లో నారా లోకేష్‌కు టిడిపి కార్యకర్తలు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అశేష ప్రజానీకం స్వాగత దోరణి పలికి రోడ్ల వెంబడి పూలవర్షం కురిపించారు. కానాల గ్రామంలో టిడిపి ప్రభుత్వంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నపుడు రూ.5 కోట్ల రూపాయలతో ఈప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన శిలాఫలకం వద్ద నిలబడి రోడ్ల దృశ్యాలను సెల్ఫీ రూపంలో చూపించి జగన్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. అభివృద్ధి అంటే ఇలా ఉండాలి కానీ ఒకరు చేసిన అభివృద్ధిని శిలాఫలకాలు మార్చి పేరుమార్చుకున్నంత మాత్రాన దాన్ని అభివృద్ధి అనరు జగన్‌రెడ్డి అంటూ విమర్శించారు.

## అప్పల బాధతాళలేక.. రైతు ఆత్మహత్య..!



**బేతంచెర్ల,మే18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంబాపురం గ్రామానికి చెందిన చాకలి లక్ష్మయ్య(25)అనే యువరైతు అప్పుల బాధ తాళలేక గురువారం ఆత్మ హత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు చాకలి లక్ష్మయ్య వ్యవసాయ పనుల కోసం పంట సాగు కోసం చేసిన అప్పులను తీర్చేదారిలేదని మనోవేదనకు గురై ఎంగమ్మ కొట్టాల వద్ద ఉన్న దిగువసేను వద్ద పంట పొలంలోని చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని భార్య కస్తూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖరప్ప తెలిపారు.మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## సైబర్ మోసాలపై.. అప్రమత్తంగా ఉండాలి

**నంద్యాల క్రైం, మే 18, ప్రభాతవార్త:** ప్రస్తుత ప్రపంచం టెక్నాలజీ రంగాల్లో శరవే గంగా దూసుకుపోతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్ల ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్ని స్తున్నారని వారి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నంద్యాల్లో ఏవరైన ఏకారణం చేతగానీ సైబర్ మోసానికి గురైనట్లయితే వెంటనే సైబర్ హెల్ప్ లైన్ టోల్‌ఫ్రీ నం.1930కి కాల్‌చేయాలి. లేదా గుగూల్ నందు నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ లో గానీ, మీ దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లేదా నంద్యాల జిల్లా సైబర్ క్రైం సెల్ ఆఫీసుకు 915498 7034కు కాల్ చేయాలని సూచించారు. నంద్యాల పట్టణంలో సాయిబాబానగర్‌లో గల అఫీసు వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

## లోకేష్‌వి దిగుజారుడు.. రాజకీయాలు..!



- నంద్యాల్లో మూడు రోజులు లోకేష్ జబ్బర్‌దస్తీ కామెడీ
- తెదేపావి డ్రామాల కంపెనీ -స్క్రిప్ట్ ఒకరిదైతే, డైలాగులు లోకేష్‌వి
- మీరు తిడితే మేం తిడతాం..

**నంద్యాల క్రైం, మే 18, ప్రభాతవార్త:** అసత్యపు అరోపణలు, దిగుజారుడు రాజకీయాలు మానుకోవాలని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి హితువు పలికారు. నారా లోకేష్ రాష్ట్రంలో చేపడుతున్నయువగళం పాదయాత్రలో మంగళ, బుధవారం నంద్యాలలో జరిగిన బహిరంగ సభలో లోకేష్ అనుచిత వ్యాఖ్యాలుచేయడంపై ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. గురువారం తన స్వగృహంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. లోకేష్ ఆరోపణలపై నంద్యాల నుండి వెళ్లేలోపు రుజువు చేయాలని చాలెంజ్ చేశారు. సంస్కారం సభ్యత మరిచి మాట్లాడడం లోకేష్‌కు, టిడిపినాయకులకు తగదని వీరి వ్యవహారశైలీ మార్చుకోవాలని హితువు పలికారు. నంద్యాల లోకేష్ సభలో ప్రజాసమస్యలు, రాయలసీమ అభివృద్ధి గురించి భవిష్యత్తులో చేపట్టనున్న ప్రణాళికలపై ప్రస్తావిస్తారని ప్రజలు అశించారు. అయితే కేవలం అధికార పార్టీ, వైసీపీ నాయకులపై దృష్టికేంద్రికరించి అసత్య అరోపణలు చేస్తు బురదజల్లే కార్యక్రమాన్ని పెట్టుకు న్నారన్నారు. లోకేష్ ఎదుటివారిని తిడుతూ తాను తిట్టించుకుంటూ పక్కపేర్లు పేడుతూ మ్యాసోకిజం చేస్తు ఓ శాడిస్టులా ప్రవర్థిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు.లోకేష్ తనపై చేసిన అరోపణల్లో ఒక్కటి కూడ నిజం లేదని అందుకే నిర్భయంగా మాట్లాడుతున్నానని ఎమ్మెల్యే అన్నారు. రాయమాల్పురం శ్మశాన వాటికి తమ సర్పంచ్ కబ్జాచేసినట్లు నిరూపించాలని చాలెంజ్ చేశారు. కుందూనది మట్టిని అక్రమంగా బళ్లారికి తరలిస్తున్నారని విమర్శలు చేయడం ఒక్కటి నిజం లేదన్నారు. కుందూనది మట్టిని దేవాలయాలకు, మసీదులకు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించామని స్పష్టం చేశారు. ముస్లీం మైనార్టీలకు వైసీపీ ప్రభుత్వంలో అన్యాయం జరుగుతుందని చెబుతూ మైనార్టీల జపం చేయడం విడ్డూరంగా ఉంద న్నారు. అబ్దుల్ సలాం కుటుంబానికి వైయస్‌ఆర్ పార్టీ అండగా ఉన్నది నిజమన్నారు. ఈవిషయాన్ని కూడ రాజకీయాలు చేయడం టిడిపి వారికి తగదన్నారు. ఆర్టీఓ ఏజెంట్ కరీమ్ కుటుంబానికి వైయస్‌ఆర్‌సిపి అండగా నిలిచి అర్థికసాయంగా రూ.9 లక్షలు అందించామన్నారు. కరీముల్లా పిల్లలకు ఉచిత విద్యను అందిస్తు వారి పేరుమీద ఫిక్స్‌డ్ డిపాజిట్లుచేశామన్నారు. లోకేష్ ఏవరో స్క్రిప్ట్ ఇస్తే అది చదవడం అలవాటు అయిందని అందులో నిజాలు ఉండవన్నారు. లోకేష్ జోస్యం చెప్పడానికి పనికివస్తాడు తప్పా రాజకీయాలకు పనికిరాడని ఏద్దేవా చేశారు. టిడిపి నాయకులు నంద్యాల్లో కబ్జాలు చేస్తే ఆ పాపం వైసీపీ నాయకులపై అబాండాలు వేయడం సముచితం కాదన్నారు. బొగ్గులైన్ రహదారి వెడెల్పులో తమ స్వలాభం ఎక్కడుందో లోకేష్ చూపపాలన్నారు. నష్టాల్లో ఉన్న విజయాడేయిరీని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అతికొద్ది కాలంలోనే 33 వేల కోట్ల రూపాయల ఆదాయం చేకూరిందన్నారు. హెరిటేజ్ డేయిరీ ప్రభుత్వ రంగ డేయిరీలను నష్టాల ఊబిలో నెట్టింది మీరుకాదా అని ప్రశ్నించారు. 15 మందిని వైసీపీ వారు నడిరోడ్డుపై నరికారని లోకేష్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అబద్దం 10 సార్లుమాట్లాడినా అది నిజం కాదని లోకేష్ తెలుసుకోవాల న్నారు. మమ్ములను తిడితే మేం తిడుదాం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి హితువు పలికారు. నంద్యాల్లో మూడు రోజులు లోకేష్ ఎంటర్‌టైన్‌మెంట్ జబ్బర్‌దస్తీ కామెడీ అందించారని పేర్కొన్నారు. ముందుగా టిడిపి జరుగుతున్నపరిస్థితులను చక్కపెట్టుకొని ఎదుటివారిపై అరోపణలు చేయాలన్నారు. నంద్యాల విడిచి వెళ్లలోపు టిడిపి నాయకులు విజయ డేయిరీకి ఇవ్వాల్సిన 1.42 కోట్లు చెల్లించి వెళ్లాలని కోరారు. సినిమా పార్టీ, సినిమా డైలాగులు, డ్రామాలు కట్టిపెట్టాలని లోకేష్‌కు హితువు పలికారు. ఈసమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్‌చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, దృశ్యకళల డైరెక్టరు సునీతా అమృత్‌రాజు, ఏపీఎస్‌పిడిసిఎల్ డా.శశికళారెడ్డి,రాష్ట్ర బెస్తసంఘం డైరెక్టరు చంద్రశేఖర్, ఎంపీపీ శెట్టి ప్రభాకర్ మార్కెట్‌యార్డుమాజీ చైర్మన్ సిద్ధం శివరాం, పూల శ్రీను, రమణ వైసీపీనాయకులు పాల్గొన్నారు.

# తండా క'న్నీటి' కష్టాలు..!

- తాగునీటికి చేతిపంపు,ఊట చెలిమలే ఆధారం
- గిరిజనుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న సంబంధిత డీఈ



**అవుకు,మే18,ప్రభాతవార్త:** గ్రామ ప్రజలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేకు విన్నవించుకున్నా అధికారి నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు.

అవుకు మండలంలోని మండేనాయక్ తండాలో ప్రజలు తాగునీరులేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వం తాగునీటి కోసం నిర్మించిన బోర్లు గత నెల రోజులుగా మరమ్మతులకు నోచుకోక సంబంధిత డీఈ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు వెల్లడిస్తున్నారు.డీఈ పర్యవేక్షణ లేకపోవడంతో తండా ప్రజలకు శాపంగా మారింది.సంబంధిత డీఈ చుట్టపు చూపుగా విధులకు వస్తూ పోవడంతో తన శాఖలోని అధికారుల పై పర్యవేక్షణ కొరవడి తాగునీటి శాఖ పనితీరు అధ్వాన్నంగా తయారైందని తాగునీటికి ఇబ్బందిపడుతున్నట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.అవుకు రిజర్వాయర్ నుండి 18 గ్రామాలకు తాగునీరు అందాల్సిన నీటి పథకం నత్తనడకన నడుస్తుండడంతో కొలిమిగుండ్ల,కోవెలకుంట్ల గ్రామాల ప్రజలు నీటికి ఇబ్బందిపడుతున్నారు.అదే విధంగా అవుకు మండలంలో ఉన్నా గిరిజన తండాల్లో గుక్కెడు తాగునీరు దొరకకా తండావాసులు అవస్థలు పడుతున్నారు.గ్రామ ప్రజలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి గ్రామానికి వచ్చినప్పుడు తాగునీటి వసతి కల్పించాలని వినతిపత్రం ఇచ్చారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నీటి వసతి ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది.అయితే అది కార్యరూపం దాల్చకపోవడంతో గిరిజనవాసులకు తాగునీటి కష్టాలు తప్పడంలేదు.మండలస్థాయి ఇంజనీర్ల పై డీఈ పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలకు తాగునీటి కష్టాలు వచ్చాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



అసలే ఇది ఎండాకాలం భగభగ మండే భానుడి తాపానికి గుక్కెడు నీళ్లులేక గొంతులు తడారిపోతున్నాయి... ఎండా కాలం వచ్చిందంటే చాలు జనాలు నీటి కోసం వలసబాట పట్టాల్సిందే... గుక్కెడు మంచి నీటి కోసం తండాలు అల్లాడిపోతున్నాయి..

ప్రభుత్వం నిర్మించిన మంచినీటి బోర్లు నిరుపయోగంగా మారడంతో ప్రజలు నడిచివెళ్లి ఊట చెలిమల నుండి నీటిని తెచ్చుకోవాల్సి వస్తుంది.ఆ కలుషితమైన నీటిని తాగడంతో పలువురు వ్యాధుల బారిన పడుతున్నారు.తండా గ్రామాలకు మంచినీరు అందించడం కోసం ప్రభుత్వం బోర్లను వేయించింది. కాని ఆ బోర్లు నెలరోజులుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత డీఈ నిర్లక్ష్యం తండా గ్రామాలకు శాపంగా మారింది.

## శ్రీ రామ మందిర నిర్మాణాన్ని.. పరిశీలించిన పీఠాధిపతి



**మంత్రాలయం,మే 18,ప్రభాతవార్త:** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ రామ మందిర నిర్మాణాన్ని మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు గురువారం పరిశీలించారు.ధార్మిక పర్యటనలో భాగంగా పీఠాధిపతి ఈ నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం శ్రీ రాముడిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణాన్ని మొత్తం పరిశీలించారు.విశ్వహిందూ పరిషత్‌నేషనల్ జాయింట్ సెక్రటరీ గోపాల్ నగరకట్టెతో కలిసి పరిశీలించారు.వీరివెంట ఎం.డి రాజేష్ శెట్టి తదితరులు ఉన్నారు.




# రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, వైన్, మైనింగ్ దోపిడీ కొనసాగుతుంది..!

(మొదటి పేజీ తరువాయి ) : అనకుండా తాను ఒక పేదవాడిని అని అంటున్నారంటూ జగన్‌రెడ్డిపై సెటైర్లు వేశారు. జగన్‌రెడ్డి నీ గుగూల్‌మ్యాప్‌చూసి చెప్పు నీవు అధికారంలోకి వచ్చిన 2019 వరకు నీ తాడేపల్లి ప్యాలెస్ వద్ద అమరారెడ్డి కాలనీ అని ఒకకాలనీ ఉండేది సుమారు 1000 పేద కుటుంబాలు అక్కడ నివసించేవి నువ్వు అధికారంలోకి రాగానే నీ తాడేపల్లి ప్యాలెస్‌కు రాజమార్గం కావాలని చెప్పి ఆ పేదల కాలనీనీ రాత్రికి రాత్రి మాయం చేసింది నిజం కాదా చెప్పు జగన్‌రెడ్డి అని ప్రశ్నించారు. నువ్వు అబద్దం చెబుతావని తాజా గుగూల్‌మ్యాప్ కూడ చూపిస్తున్నా ఆ కాలనీ ఏమైందో నువ్వు చెప్పగలవా అంటూ నీవు పేదల గురించి మాట్లాడతావా నీకు అర్హత ఉందా అంటూ నిప్పులు చెరిగారు. యాతం ఫంక్షన్‌హాల్ నుంచి 103వ రోజు యవగళం పాదయాత్ర పూర్తిచేసుకున్న 1300 కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న నారా లోకేష్ మజిలికి గుర్తుగా శంకుస్థాపన రాయిని ప్రారంభించారు. మైలురాయిని ప్రారంభిస్తు జగన్‌పై అవేశం వెల్లగక్కారు. జాతీయ రహదారి నిబంధనల ప్రకారం ఉండాలి కానీ ఎమ్మెల్యేలు శిల్పా తండ్రి కొడుకులు వందల ఎకరాల్లో వెంచర్లు వేసి వారి వెంచర్ల కోసం వారి బంధువులు, బినామీల వెంచర్ల కోసం అలైన్‌మెంటు మార్చారు. ఎందుకు మార్చారంటూ ప్రశ్నించారు. జాతీయ రహదారి నిబంధనల ప్రకారం దేవాలయాలు, చర్చిలు, మసీదులు ఉన్నప్పుడు గ్రామం రెండుగా విడిపోయినప్పుడు మాత్రమే ఎలైన్‌మెంటు మార్చేఅవకాశం ఉందని పేదవారి భూములు టార్గెట్ చేస్తు మార్చడం ఒక పథకం ప్రకారమే పెద్దల భూములకు విలువ వచ్చేవిధంగా మార్చారని రైతులు లోకేష్‌కు ఫిర్యాదుచేశారు. ఈవిషయాన్ని మానవహక్కుల కమిషన్‌కు విన్నవిస్తామని కేంద్రం దృష్టికి తెలుపుతామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు అవుతుందని అధికార పార్టీ నేతల అరాచకాలకు అంతులేకుండా పోతుందని రాష్ట్రంలో వైసీపీ నేతలు, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాలుగా మారి అడ్డగోలు దోపిడికి తెగపడుతున్నారని విమర్శించారు. ఈపాద యాత్రలో నంద్యాల నియోజకవర్గ ఇంచార్జీ,మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, పార్లమెంటు కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వేసవి సెలవుల్లో పుస్తకాలతో జత కట్టాలి

**వెల్దుర్తి,మే17,ప్రభాతవార్త :** విద్యార్థులు వేసవి సెలవుల్లో పుస్తకాలతో జత కట్టాలని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు అన్నారు.స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయాధికారిణి కవితబాయి అధ్యక్షతన విద్యార్థులకు ఆయన నేటి సాహిత్యంపై అవగాహన కల్పించారు.సమ్మర్‌క్యాంపులో భాగంగా నిత్యం విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి సా ్వతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలు,ఉన్నతస్థాయికి ఎదగాలంటే ఏమి చేయాలి,పెద్దలు,గురువుల పట్ల ఎలా ఉండాలి అనే అంశాలను పుస్తకాలలో చదువుకొని రాణించాలన్నారు.ఈ సమ్మర్ క్యాంపును విద్యార్థులందరు వినియోగించుకోవాలన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాల సమస్య పరిష్కరించండి

**- కార్యాలయం ముట్టడి చేస్తాం - ఎస్టీయు**



**నంద్యాల విద్య, మే 18, ప్రభాతవార్త:** మున్సిపల్ ఉపాధ్యాయుల క్యాడర్ స్ట్రేంత్ నమోదులో జరిగిన పొరపాటు కారణంగా ఉపాధ్యాయుల జీతాల బిల్లులో ఏర్పడిన సమస్యను పరిష్కరించాలని గత కొన్ని నెలలుగా వినతిపత్రాలు అందచేసినప్పటికి చలనం కలగలేదని వారి సమస్యను పరిష్కరించకపోతే మున్సిపల్‌కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజాం బేగ్, మౌలాలిల అధ్యక్షతన జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ, ఉప విద్యాశాఖాధికారి మహబూబ్‌బేగ్, మున్సిపల్ కమిషనరు రవిచంద్రారెడ్డితో కలిసి వినతిపత్రాలు సమర్పించారు. గత కొన్ని నెలలుగా ప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయులతో చెలగాటం ఆడుతుందని కొద్దిరోజులకు ఒక ప్రకటన, మరికొద్ది రోజులకు మరోక ప్రకటన ఇస్తు ఉపాధ్యాయులను గందరగోళానికి గురిచేస్తుందన్నారు. ఈసమస్యను పరిష్కరించాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు జీతాలు లేక అప్పులపాలవుతున్నారని అధికారులు పట్టించుకోని పక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి చేసి అందోళనకు దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు శ్రీనివాసులు, నరసింహారావు, ప్రసాద్, దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ ఉపాధ్యాయులు, ప్రసాద్,రామిరెడ్డి పాల్గొనా ్నరు.

## ఘనంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి

**కర్నూలు న్యూసిటి, మే 18, ప్రభాతవార్త:**

కర్నూలు మౌర్యా ఇన్ హోటల్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి శతజయంతి కార్యక్రమం జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు కాలువ శ్రీనివాసులు, మంత్రాలయం టిడిపి ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి, ఆదోని నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ మీనాక్షీనాయుడు, ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ కోట్ల సుజాతమ్మ, కర్నూలు ఇంచార్జీ టీజీ భరత్, పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జీ కెయి శ్యామ్‌బాబు, కోడుమూరు ఇంచార్జీ అకేపోగు ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి, ఉమాపతినాయుడు, భూపాల్ చౌదరి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై ఉద్యమం

**కర్నూలు మున్సిపల్, మే 18, ప్రభాతవార్త:** జిల్లాలోని పత్తి, మిరప, కల్తీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేస్తు ఈనెల 20వ తేదిన మండల వ్యవసాయ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహిస్తున్నామని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె జగనా ్నథం తెలిపారు. నకిలీ విత్తనాల వల్ల గత సంవత ్సరం పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని గత ఏడాది చేదు అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని జె డి ఎ ఈవిషయంలో స్పందించడం లేదు విత్తన వ్యాపారులు ఈ సీజన్‌లో దొరికినంత దోచుకుంటున్నారు. ఈవ్యాపారంపై ప్రభుత్వానికి నిఘా లేదు. రైతులను లూటి చేసి వ్యాపార వర్గాల వారు డబ్బులు సంపాదిస్తున్నారు. మరో 15 రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నది అప్పుడు నకిలీ విత్తనాలు వస్తున్నాయి. ఇలాంటి వారిపై అధికారులు క్రిమినల్‌కేసులు పెట్టాలని వ్యవసాయ అధికారుల చోరవతోనే ఈవ్యాపారాలు జరుగుతున్నాయని అరోపణలు ఉన్నాయి. విత్తనాలు అమ్మేవారిపై క్రిమినల్ కేసులునమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ 20న మండల వ్యవసాయ అధికారుల కార్యాలయాల దగ్గర జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

## ఏపీ ఎస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి ప్రధాన కార్యదర్శిగా బాయికాటి

**నందా ్యల హాస్పటల్, మే 18, ప్రభాతవార్త:** గత కొన్ని సంవత ్సరాలుగా దళితుల, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల హక్కుల కొరకే కృషిచేసి దళిత చైతన్యం, ఆత్మగౌరవం పత్రికల ద్వారా దళిత బడుగు, బలహీనవర్గాలలో చైతన్యం నింపేందుకు ఎంతో కృషిచేసిన బాయికాటి ప్రహ్లాద జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీత సభ్యులుగా ఉన్నారు. 1991 నుండి దళిత ప్రజల సఫాయి కార్మికుల సమస్యల మీద అనేక పోరాటాలు చేసి ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యూత్ కాంగ్రెస్ రాయలసీమ అధ్యక్షులుగా, సఫాయి కార్మికుల సంక్షేమం సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా వివిధ ప్రజాసంఘాల ద్వారా ఏపీ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు ఫెడరేషన్ రా ష్ట్ర అధ్యక్షులుగా విశేష సేవలు అందించారు. 1995 నుండి 2005 వరకు రాజీవ్‌గాంధీ మెమోరియల్ హెల్త్ సెంటర్ ద్వారా ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించారు. నంద్యాలలో బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావు విగ్రహ వ్యవస్థాపక సహాయ కార్యదర్శిగా విగ్రహాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఈసేవలకు గుర్తుగా ఏపీ ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ మండలి రాష్ట్ర అధ్యక్షులు, విజిలెన్స్ పత్రిక సంపాదకులు బుల్లా రాజరావు విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాయికాటి ప్రహ్లాద్‌ను నియమించడం జరిగింది.

## ఐరీష్ రీడర్ల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ



**నంద్యాల టెక్కె, మే 18, ప్రభాతవార్త:** నిత్యావసర వస్తువుల పంపిణీలో వేలిముద్రలు పడని వారి కోసం ఐరీష్ ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ చేయనున్నట్లు నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి తెలిపారు. రాష్ట్రంలోని పేదలకు నిత్యావసరాలను వేలిము ద్రలు ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని కాని కుష్టువ్యాధిగ్రస్తులు, వృద్ధులు, రోజువారీ కూలీలకు వేలిముద్రలతో సమస్యల కారణంగా ఆధార్ ఐరీష్(కనుపాప) ద్వారా ధృవీకరించి నిత్యావసరాలు పంపిణీ చేయడం జరగుతుందని తెలిపారు. ఇందుకోసం ఆధునిక ప్రమాణాలతో కూడిన 9260ఐరీష్ రీడర్లను ఎండీయూ ఆపరేటర్లకు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ ఐరీష్ రీడర్ల ద్వారా వేలిముద్రలు పడని లబ్ధిదారులు వారి నెలవారీ నిత్యావసర వస్తువులను సులువుగా పొందవచ్చని జేసీ తెలిపారు. ఈ అవకాశాన్ని ఎండీయూ వాహనాల వద్ద వేలిముద్రలు పడని వారు ఐరీష్ రీడర్లను సద్వినియోగం చేసుకోవాలని జేసీ నిశాంతి కోరారు.

## రెజ్లర్లను లైగింక వేదింపులకు గురి చేసిన ఎం.పి.ని భర్తరఫ్ చేయాలి

**ఆత్మకూరు, మే 18,ప్రభాతవార్త:** రెజ్లర్లను లైగింక వేధింపులకు గురి చేసిన బిజెపి ఎం.పి.బ్రిడ్జ్ భూషణ్‌ను భర్తరఫ్ చేసి కేసు నమోదు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం వద్ద ఎం.పి.భూషణ్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా నాయకులు మాటాల్డఉతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లీంలకు, దళితులకు, మహిళలకు రక్షణ లేకుండ పోయిందన్నారు. దేశానికి స్వర్ణ పథకాలు సాధిస్తున్న క్రీడా మహిళలపై లైగింక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎం.పి. భూషణ్ కఠినంగా శిక్షించాలని, ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర రెజ్లర్లు నెల రోజుల నుండి ఆంధోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం స్పంధించక పోవడం విచారకరమని, శాంతి యుతంగా ఆంధోళన చేస్తున్న మహిళలపై పోలీసులు దాడులు చేయడం దారుణమని, ఎం.పి.పై చట్టపరమైన చర్యలు తీసుకొనక పోతే ఆంధోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిరిజన సంఘం నాయకులు నరసింహ్మానాయక్, వ్యవసాయ కార్మీక సంఘం నాయకులు ఎస్.స్వాములు, సిఐటియుఉ పట్టణ అధ్యక్షులు ఎం.రజాక్, కార్యదర్శి డి.రామ్‌నాయక్, వృత్తిదారుల సంఘం నాయకులు సి.వెంకటేశ్వర్లు, హుశ్శేన్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఆవాసం..పశుగ్రాసం..

**- ఎండుగడ్డికి భారీ డిమాండ్..**



**కోసిగి, మే 19, ప్రభాతవార్త :** పాడిరైతులకు గడ్డురోజులు ఎదురవుతున్నాయి.. ఎండుగడ్డి కొరత తీవ్రంగా ఉండడంతో పశుపోషణ రోజురోజుకు భారంగా మారుతోంది..దీంతో పశువులకు ఆవాసంగా పశుగ్రాసం తయారవుతోంది..ఈ నేపథ్యంలో ఎండుగడ్డికి భారీ డిమాండ్ పెరిగిందని చెప్పవచ్చు.. కూలీల కొరత వేదిస్తున్న కారణంగా పశుగ్రాసం కొరత తీవ్రమవుతోంది.. ప్రతి పంటలోనూ ఎండుగడ్డి నూర్పిళ్లు రైతులకు సవాల్‌గా మారుతోంది.. ఒకవైపు పంట నూర్పిళ్లతో పాటు పశువుల కోసం ఎండుగడ్డి సేకరణ కత్తిమీద సాములా మారింది.. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా చాలాశాతం ఎండుగడ్డి పొలాల్లో తడిచిపోయింది.. కోసిగి మండలంలోని నదీతీర గ్రామాలలో ఉంటున్న రైతులు పండించిన పంటలకు పైరుకోతలకు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.. అంతేకాక వరికోతల సమయంలో కూలీల కొరత తీవ్రంగా ఉండడంతో పాటు కూలీల రేట్లు ఒక్కసారిగా పెరిగిపోయాయి.. జిల్లాలో చాలా వరకు అంటే 90 శాతం రైతులు వరికోత యంత్రాల ద్వారా వరికోతలు కోసారు.. ఈ కొరతకు ప్రధాన కారణం ఇప్పటి వరకు కోసిన గడ్డి రెండు నెలలకు మించి సరిపోదని రైతులు అంటున్నారు.. గత పంటలో ట్రాక్టర్ ఎండుగడ్డి రూ.10వేలు ఉంటే ఈ సారి మాత్రం అది ట్రాక్టర్ గడ్డి రూ.12వేల నుండి 15 వేల వరకు అమ్ముతున్నారు.. ఇవి కాకుండా అధిక ధరలకు రైతులు కొనుగోలు చేస్తున్నారు. ఎక్కువ ధరలకు అమ్మకం జరుపుతుండడంతో ఏం తోచని పాడి రైతులు అప్పులు చేసి గడ్డిని కొనుగోలు చేస్తున్నారు.. అంతేకాక భవిష్యత్తులో ఎండుగడ్డి ధర మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు.. జిల్లాలో ఎమ్మిగనూరు, పత్తికొండ, కోసిగి తదితర ప్రాంతాల్లో జరిగే సంతలకు వారానికి వందల సంఖ్యల్లో పశువుతు అమ్మకానికి వస్తున్నాయి.. మరోవైపు పాడికి దెబ్బతిన్న గేదేలు కబేళాలకు తరలిస్తున్నారు.. పశువుల కోసం నిర్మించే పాకల నిర్మాణానికి అధిక వ్యయం అవుతుండడంతో నిర్మాణ భారాన్ని భరించేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది..ఏది ఏమైనా పశువులకు అవసరమైన పశుగ్రాసం ఎండుగడ్డికి మాత్రం భారీ డిమాండ్ పెరిగిందని చెప్పవచ్చు.. ప్రభుత్వం స్పందించి పాడిరైతులకు ఎండుగడ్డిని అందించేందుకు అసరమైన ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

## వాలంటర్లకు సేవా పురస్కారాలు..

**- నగదు బహుమతితో పాటు మెడల్, బ్యాడ్జి, సర్టిఫికేట్లు అందజేత..**

**కోసిగి, మే 18, ప్రభాతవార్త :** వాలంటీర్లకు వందనంకు ఈ నెల 19న ముహూర్తం ఖరారు చేసారు.. వాలంటర్లీ సేవలను గుర్తిస్తూ ప్రతి ఏటా వాలంటీర్లకు వందనం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వారిని సత్కరిస్తుంది.. 2020-21 తొలిసారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.. రెండోసారి 2021 ఏప్రిల్ 14న ఆ తర్వాత 2022 ఏప్రిల్ 7 నుంచి నెల రోజుల పాటు త కార్యక్రమాలు నిర్వహించారు.. వాలంటీర్ల పనితీరుపై ప్రజల అభిప్రాయాలు, సంతృప్తిని పరిగణలోకి తీసుకుని ఉత్తమ సేవలు అందించిన వారికి సత్కారం చేస్తున్నారు.. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో వాలంటీర్ల హాజరుతో పాటు ప్రతి నెల మొదటి రోజునే వందశాతం లబ్దిదారులకు పింఛన్లు పంపిణి, క్లస్టర్ల పరిధిలో లబ్దిదారుల గుర్తింపు వివరాల నమోదు వంటి అంశాలలో పనితీరు ఆధారంగా వాలంటీర్లను అంచనా వేస్తారు.. ఉత్తమ సేవలు అందించిన వాలంటర్లీను సేవ వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులకు ఎంపిక చేస్తారు.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఉత్తమ సేవలు అందించిన ఐదుగురు వాలంటీర్లకు సేవావజ్ర అవార్డును ప్రధానం చేస్తారు.. ఈ అవార్డును అందుకునే వారికి వజ్రమిత్రకు రూ.30వేల నగదు బహుమతి, పతకం, బ్యాడ్జి, శాలువా, సర్టిఫికేట్‌లతో సత్కరిస్తారు.. అలానే ప్రతి మండలం, మున్సిపాలిటికి ఐదుగురు చొప్పున అదే నగదు కార్పొరేషన్‌కు 10 మంది చొప్పున వాలంటీర్లకు సేవారత్న అవార్డును అందజేయనున్నారు.. ఈ అవార్డు అందుకునే వారికి రూ.20వేల నగదు బహుమతి, మెడల్, బ్యాడ్జి, శాలువ, సర్టిఫికేట్లతో సత్కరిస్తారు.. ఇక మూడో అవార్డు వియానికొస్తే.. కనీసం ఏడాది పాటు సర్వీస్ పూర్తి చేసుకుని ఏలాంటి ఫిర్యాదులు లేకుండా పనిచేసే మిగిలిన గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవామిత్ర అవార్డును అందజేస్తారు.. ఈ అవార్డుతో పాటు రూ.10వేల నగదు బహుమతిని అందిస్తారు.. ఈ అవార్డులను 2021లో 2,20,996 మందికి అందించగా, 2022లో 2,33,320 మందికి ప్రధానం చేసారు.. కాగా ఈ ఏడాది 90 శ్శాతం మందికి పైగా వాలంటీర్లు ఏదో ఒక అవార్డును అందుకోనున్నారు.. అయితే గత నెల అనగా ఏప్రిల్‌లోనే ఈ కార్యక్రమం నిర్వహించాలని భావించినా కుదరలేదు.. మే మొదటి వారంలో నిర్వహించాలని భావించినా చివరకు ఈ నెల 19వ తేదిన వాలంటర్లీకు వందనం కార్యక్రమాన్ని ఖరారు చేసారు..

## రెజ్లర్లకు న్యాయం జరిగే వరకు పోరాటాలు కొనసాగిస్తాం



**నంద్యాల టెక్కె, మే 18, ప్రభాతవార్త:** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన భాజపా ఎంపి బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌కి శిక్ష విధించే వరకు, రెజ్లర్లకు న్యాయం జరిగేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ సీపీఐ కార్యాలయంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నారాయణమ్మ, సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడులు పాల్గొని ప్రసంగించారు. అంతర్జాతీయ క్రీడా వేదికల్లో అద్భుత ప్రతిభ చూపి ఎన్నో పతకాలను సాధించి దేశ కీర్తిని నలుదిశలా ఇనుమడింపజేసిన రెజ్లర్లు (మల్లయోధులు) ఢిల్లీ నడివీధుల్లో న్యాయం కోసం దీక్షలకు దిగడం శోచనీయమన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన భాజపా ఎంపీ, డబ్ల్యూఎస్ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రిని సమావేశంలో కోరారు. అలాగే ఎంపిని డబ్ల్యూఎస్ పదవి నుంచి తొలగించి ఎంపి పదవి నుండి బర్తరఫ్ చేసేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని ఇందులో భాగంగానే రెజ్లర్లకు మద్దతుగా రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశామని రానున్న రోజుల్లో రెజ్లర్లకు న్యాయం జరిగేంతవరకు ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు తెలిపారు. ఈసమావేశంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న, నరసింహ, జనార్ధన్, రవి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పర్‌భద్రతో రాయలసీమ ఏడారే

**మంత్రాలయం,మే 18,ప్రభాతవార్త:** కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్ట్‌తో రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారుతుందని రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు నవీన్‌కుమార్,మోహన్,ఖాజా అన్నారు.గురువారం మండల పరిధిలోని చిలకలడోణ,బూదూరు,సూగూరు,మాధవరం,చెట్నహళ్ళి,మంత్రాలయం గ్రామాల్లో అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యంతో రాయలసీమకు నీళ్ళు,నిధులు,నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.రాయలసీమకు న్యాయం జరగాలంటే ఆర్‌డిఎస్.వేదవతి ప్రాజెక్టులను నిర్మించాలన్నారు.అదేవిధంగా సంగమేశ్వరంలో తీగల వంతెనకు బదులుగా బ్రిడ్జ్ కం బ్యారేజీని నిర్మించాలని కోరారు.అనంతరం లెటర్‌ను తహాశిల్దార్ చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు,శంకర్‌రెడ్డి,రామాంజినేయులు,కృష్ణ,నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు 19వ వార్డులో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కర్నూలు మున్సిపల్, మే 18, ప్రభాతవార్త: నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డు మథర్‌ల్యాండ్ ప్రధాన రోడ్డు నిర్మాణానికి శుక్రవారం నగర మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. సాయి వైభర్‌నగర్ నుంచి చెక్‌పోస్టువైపు వెళ్లె రహదారికి, చెక్‌పోస్టునుంచి జోహరాపురం వెళ్లె రహదారికి అనుసంధానంగా మథర్‌ల్యాండ్ మీదుగా ఉన్నా 60 అడుగుల రోడ్డు గుంతలమయంగా ఉంది. దాదాపు 10కి పైగా కాలనీ వాసులు ఈరోడ్డుపై నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఈసమస్యను పరిష్కరిస్తానని కార్పొరేషన్ ఎన్నికల్లో బి వై రామయ్య హామి ఇచ్చారు. అందులో భాగంగానే తొలుత రూ.50 లక్షలతో డబ్ల్యుబిఎం రోడ్డు నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. మథర్‌ల్యాండ్‌లోని టీచర్స్ పార్కువద్ద మేయర్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నారు.

## రెజ్లర్లను లైగింక వేదింపులకు గురి చేసిన ఎం.పి.ని భర్తరఫ్ చేయాలి

**నందికొట్కూరు,మే 18,ప్రభాతవార్త:** రెజ్లర్లను లైగింక వేధింపులకు గురి చేసిన బిజెపి ఎం.పి.బ్రిడ్జ భూషణ్‌ను భర్తరఫ్ చేసి కేసు నమోదు చేయాలని వ్యవసాయ కార్మీక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి కొత్తబస్టాండు వద్ద ఎం.పి.విగ్రహాన్ని ధగ్దం చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాటాల్డఉతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లీంలకు, దళితులకు, మహిళలకు రక్షణ లేకుండ పోయిందన్నారు. దేశానికి స్వర్ణ పథకాలు సాధిస్తున్న క్రీడా మహిళలపై లైగింక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎం.పి. భూషణ్ కఠినంగా శిక్షించాలని, ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర రెజ్లర్లు నెల రోజుల నుండి ఆంధోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం స్పంధించక పోవడం విచారకరమని, శాంతి యుతంగా ఆంధోళన చేస్తున్న మహిళలపై పోలీసులు దాడులు చేయడం దారుణమని, ఎం.పి.పై చట్టపరమైన చర్యలు తీసుకొనక పోతే ఆంధోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.వెంకటేశ్వర్లు, బెస్తరాజు, పక్కీర్‌సాహెబ్, గోపాలక్రిష్ణ, ఎస్.ఎఫ్.ఐ.నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌పై పశుగ్రాసం తరలిస్తుండగా విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం దగ్ధం

**- రూ.20000లు నష్టం**



**పగిడ్యాల, మే 18,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పాలమర్రి మల్లయ్య కుచెందిన రెండు ఎకరాల పశుగ్రాసం రూ.20000లుకు మార్కండేయ కొనుగోలు చేశారు. అంజనేయ నగర్ సమీపంలోని పొలంనుండి పశుగ్రాసం ట్రాక్టర్‌పై పరిమితికి మించి మిడుతూరు మండలం తరలిస్తున్న నేపథ్యంలో గురువారం మండల కేంద్రమైన పగిడ్యాల ఔట్‌పోస్టువద్ద విద్యుత్ తీగలకు తగిలింది. మంటలు చెలరేగడంతో గ్రామశివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ట్రాక్టర్‌ను అన్లోడ్ చేశారు.సమాచారం తెలియ డంతోగ్రామసర్పంచ్ పెరుమాల శేషన్న, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డిలు వాటర్ ట్యాంకును తెప్పించి సమీప గ్రామప్రజలసహకారంతో మంటలను అర్పివేశారు. పోలీస్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. మంటలను అర్పివేస్తున్న నేథప్యంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఏలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఒక్కసారి ఊపిరిపీల్చుకున్నారు.

## ఘణపురం సచివాలయం అకస్మికంగా తనిఖీచేసిన మండల అభివృద్ధిఅధికారి



**పగిడ్యాల, మే 18, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం యం.ఘణపురం గ్రామసచివాలయంను గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విస్తరణాధికారి పుల్లయ్య అకస్మికంగా తనిఖీ చేశారు. స్పందన అటెండెన్స్ రిజిష్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగస్తులందరు తప్పకుండా మధ్యాహ్నం 3గంటల నుండి 5గంటల వరకు హజరుకావాలనీ గ్రామ ప్రజల విజ్ఞప్తులను స్వీకరించి పరిష్కరించాలనీ మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విస్తరణాధికారి పుల్లయ్య సచివాలయ సిబ్బందికి అదేశాలు జారీచేశారు.

## నేటి నుండి వాలెంటీర్లకు సన్మానాలు



**నందికొట్కూరు,మే 18,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వాలెంటీర్ల వ్యవస్థలో ప్రజలకు వారు అందించిన సేవలకు గాను అవార్డులను ప్రకటించడంతో ఈ నెల 19 నుండి సన్మానాలు నిర్వహిస్తున్నట్లుగా కమీషనర్ తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు పట్టణంలో మొత్తం 254 మంది వాలెంటీర్లు ఉన్నారని వారిలో వజ్రా -1, సేవారత్న-5, సేవా మిత్ర-201 మంది ఎంపిక అయ్యారని సచివాలయాల పరిధిలో సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

## రైతుభరోసా కేంద్రాలతో రైతుల వద్దకే సేవలు



**బూదూరు(మంత్రాలయం),మే 18,ప్రభాతవార్త:** ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రైతుభరోసా కేంద్రాల నిర్మాణంతో రైతుల వద్దకే వ్యవసాయ శాఖ సేవలు అందిస్తున్నామని వైసిపి సీనియర్ నాయకులు వై.సీతారామిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బూదూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించారు.అంతకుముందు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు మేళతాళాలు,మంగళ వాయిద్యాలు,బాణసంచా కాల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్బంగా సీతారామిరెడ్డి మాట్లాడుతూ సుమారు రూ.21.80 లక్షలతో ఈ రైతుభరోసా కేందాన్ని నిర్మించినట్లు చెప్పారు.గ్రామంలోని రైతులందరూ ఈ రైతుభరోసా కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం రిబ్బన్ కత్తిరించిప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,నారాయణరెడ్డి,పిఆర్‌ఏఈ నరసింహులు,ఏపిఓ తిమ్మారెడ్డి,ఎంపిడిఓ ప్రభావతి,ఏడిఏ మహమ్మద్ ఖాద్రి,ఏఓ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- గ్రంథాలయ అధికారిణి**

**పగిడ్యాల, మే 18, ప్రభాతవార్త :** వేసవి విజ్ఞాన శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ గ్రంథాలయఅధికారిణి కె.మద్దమ్మ అన్నారు. గురువారం ప్రతిరోజు విజ్ఞాన శిభిరము నిర్వహించారు. క్యారమ్స్,చెస్ క్రికెట్ కూడా అడించారు. విద్యార్థులు కలర్‌పేపర్స్‌తో ప్లవర్స్ తయారు చేశారు. ఇంగ్లీషుగ్రామర్,లెక్కలు బోధించారు.పరమానందశిష్యుల కథలలో ఎలుకలవేట కథను విద్యార్థులచేత చదివించారు. మద్దమ్మ తెలియని విషయాలను గురించి సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు, మోడల్‌స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిబాబదేవాలయనిర్మాణానికి రూ.15000లు ఉపాధ్యాయులు అర్థికసహాయం



**పగిడ్యాల, మే 18,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామశివారులో సాయిబాబ దేవాలయ నిర్మాణానికి మండలంలోని ఉపాధ్యాయులు సహకారంతో మండల విద్యాశాఖ అధికారి సుభాన్ రూ.15000లు అందజేసినట్లు ఆలయకమిటీ సభ్యులు సాయివిజయ గురువారం తెలిపారు. కాల్వబుగ్గ సాయిబాబ పిఠాధిపతి గురూజీ ఆలయాన్ని సందర్శించారు.ప్రజలకు గురూజీ ఆశీర్వాదాలు పొందారు.

## మేటీలకు అవగాహన సదస్సు



**నందికొట్కూరు,మే 18,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీశక్తి భవన్‌లో ఉపాధి హామీ పథకంలో పనిచేయుచున్న మేటీలకు గురువారం అవగామాన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా సిడిసి ఎలార్స్ పరమేశ్వరుడు, ఎం.దాసు ఎం.డి.ఇస్మాయిల్ మేటీలకు జాబ్ కార్డ్స్ అప్‌డేషన్ ఎలా చేయాలి,రోజ్‌గర్ దివస్ సమావేశంలో చర్చించాల్సిన అంశములపై అవగాహాన కల్పించారు. అలాగే 272 వేతనం పొందడానికి కొలతలు ఏ విధంగా ఇవ్వాలి,మస్టర్ మేంటెన్స్ ఎలా చేయాలన్నదానిపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ అలావేలమ్మ, కాశిం, టిఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

:-వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి



**మాలపల్లి(మంత్రాలయం),మే 18,ప్రభాతవార్త:**నియోజకవర్గంలోని ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను అడగి తెలుసుకున్నారు.సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. గ్రామ ప్రజలు పలు సమస్యలను ప్రదీప్‌రెడ్డి దృష్టికి తెలియజేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రదీప్‌రెడ్డి ఆయా శాఖల అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ సీతారామిరెడ్డి, నాయకులు గురురాజు,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వేదస్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిని కలిసిన పీఠాధిపతి



**మంత్రాలయం,మే 18,ప్రభాతవార్త:** ధార్మిక పర్యటనలో భాగంగా మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు గురువారం ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిశారు.ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నో పట్టణంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పీఠాధిపతి ముఖ్యమంత్రికి శివుని విగ్రహాన్ని బహూకరించారు.అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామిపరిమళ ప్రసాదం,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.ముఖ్యమంత్రి పీఠాధిపతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజలకు అందుబాటులో ఉండేవారిని అదరించండి

-ఎమ్మెల్యే గంగుల



**శిరివెళ్ల, మే 18, ప్రభాతవార్త:** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకున్ని ఎన్నుకోవాలని గంగుల బిజేంద్రా రెడ్డి గురువారం కోరారు. మండల కేంద్రంలోని 6,7 వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించి ప్రజలు తెలియజేసిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే అదేశించారు. ప్రజలకు ఎల్లవేళల నిత్యం అందుబాటులో ఉండేవారిని ఎన్నుకోవాలని ఆయన కోరారు ఈకార్యక్రమంలో వైసీపీనాయకులు అబ్దుల్ సలాం, ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీమ్, వైసీపీ నాయకులు ముజఫర్ ఉశేన్,మాజీ జడ్పీటిసి నజీర్, దేవాలయ చైర్మన్ తిమ్మరాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బోట్లలో ప్రయాణికులను చేరవేస్తే చర్యలు



**కొత్తపల్లి,మే 18,ప్రభాతవార్త:** కృష్ణానదిలో బోట్లలో ప్రయాణికులను చేరవేస్తే చర్యలు తప్పవని ఆత్మకూరు సిఐ సుబ్రమణ్యం హెచ్చరించారు. గురువారం సంగమేశ్వరంలో కృష్ణానది తీర గ్రామాలైన జనాలగూడెం, పాతసిదేశ్వరం, బలపాలతిప్ప గ్రామాల్లోని ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కొత్తపల్లి మండలంలోని పాతసిద్దేశ్వరం, తెలంగాణలోని సోమశిల ప్రాంతానికి కృష్ణానదిలో బోట్ల ప్రయాణం నిషేదమన్నారు. మత్స్యకారులు ఎవరైన ప్రయాణికులను చేరవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైన తెలంగాణా ప్రాంతానికి వెళ్ళాలంటే సురక్షితమైన రహదారిలో వెళ్ళాలని ఆయన సూచించారు.

## రైతు తుదిశ్వాస విడించిన తర్వుతా అధికారులు పరుగులు

**ఎమ్మిగనూరు, మే18 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని నందవరం మండల పరిధిలోని ఇబ్రహీంపురంలో గుర్తుతెలియని వ్యక్తులు రైతు పెద్దయ్య అనే వ్యక్తిని గోంతుకోసి వెళ్లిన సంఘటన అందరకి పత్రికలల్లో ప్రచురించిన విషయం విదితమే. కుంటుబ సభ్యులు పోలిస్ స్టేషనలో ఫిర్యాదు చేసిన 15రోజులగా చూసి చూడనట్ల అధికారులు వ్యవహరించాని కుంటుబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన తర్వుతా అదికారులు హడావుడిగా నలుగురిని అదుపులోకి తీసుకున్నరని అధికార పార్టీ వాళ్ల కావడంతోనే ఇన్ని రోజులు చర్యలు తీసుకోలేదని బాదితులు అవేదన వ్యక్తం చేశారు. గత 15రోజులగా చికిత్స చేసుకోంటున్న పెద్దయ్య గురువారం తుదిశ్వాస విడించారని విషయం తెలిసికోన్న పోలిసులు ఇంత నిర్లక్ష్యంగా వ్యరించిన వారిపై కూడా పై అధికారులు చర్యలు తీసుకోవాలని కుంటుబ సభ్యులు డిమాండ్ చేశారు.

# పల్లె ప్రగతిలో నా కృషికి అనవాళ్లు ఈ శిలాఫలకాలు

- కుందూనది దోచుకోవడంలో జగన్‌రెడ్డి అనుచరులు ప్రత్యేకం
- రైతుల కోసం టిడిపి హయాంలో రూ.132 కోట్లు ఎత్తిపోతల పథకాలకు ఖర్చుచేశాం
- వడ్డెరలకు భీమా సౌకర్యం, పెన్షన్‌సౌకర్యం కల్పిస్తాం
- మైనార్టీల కోసం జగన్‌రెడ్డి ప్రభుత్వం ఏమిచేసింది అంటూ ప్రశ్నించారు



**నంద్యాల, మే 18, ప్రభాతవార్త:** నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గురవారం యువగళం పాదయాత్ర ప్రశాంత వాతారణంలో సాఫిగా సాగింది. 4.30 గంటలకు యాతం పంక్షన్ హాల్ నుంచి బయలుదేరిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర మనగళం యాత్రగా కొనసాగింది. నంద్యాల నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, పార్లమెంటు కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, రైతులు ప్రజలు వాల్మీకి సాధికారిత కమిటీ సభ్యులు బోయ రామకృష్ణ, రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి బి గోవిందనాయుడు, మాజీ కౌన్సిలర్ ముడియం కొండారెడ్డి కౌన్సిలర్లు మాబువలి, పిచ్చికె నాగార్జున, జైనాబి, శ్రీదేవి, సగినాల తిమ్మయ్య, జయప్రకాష్, మంజుల సుబ్బరాయుడు, మంచాల విజయభాస్కర్‌రెడ్డి, మంచాల అవినాష్‌రెడ్డి కొమ్ము శ్రీహరి, జయసింహారెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు వేలాది మంది కార్యకర్తలు నారా లోకేష్ పాదయాత్రలో అడుగులో అడుగేసి ఉత్సాహభరితంగా సాగింది. కానాల గ్రామంలో ముస్లీం మైనార్టీలు యువనేతను కలిసి సమస్యలను విన్నవించారు. మాగ్రామానికి 2018లో టిడిపిహాయంలో షాదిఖానకు రూ.50 లక్షలు మంజూరు చేశారని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈనిధులను నిలిపివేసిందని ఆరోపించారు. లోకేష్ స్పందిస్తు ముస్లీం మైనార్టీలపై వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా కక్షకట్టిందని వీరికి ఖర్చుచేయాల్సిన రూపాయలు రూ.5,400 కోట్ల సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టించారని ఆరోపించారు. రోడ్లపై భారీగా వచ్చిన ప్రజలను అప్యాయంగా పలకరించారు. నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్‌చార్జీలు, వేసవిలో విద్యుత్‌కోతలతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కమిట్‌మెంట్‌తో పనిచేసిందని అనాడు తాను వేసిన శిలాఫలకం వద్ద సెల్ఫీదిగి ఆనందం వ్యక్తం చేశారు. కుందూనది పరివాహక ప్రజలు కుందూనదిపై దోరాశి, రాజోలిబండ ప్రాజెక్టులను త్వరగాపూర్తిచేసి రైతులను అదుకోవాలని, నంద్యాల పట్టణంలోని డ్రైనేజిని, ఎస్పీవైరెడ్డి అగ్రోస్, ఇతర పరి శ్రమల కలుషిత వ్యర్థాలను కూందులో కలపకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జూలేపల్లె గ్రామంలో వడ్డెర కమ్యూనిటీ సామాజిక వర్గీయులు లోకేష్‌ను కలిసి 1970 వరకు వడ్డెరలు ఎస్టీలుగా ఉండేవారని ఆ తరువాత బిసి ఏలో చేర్చారని నిధులు కేటాయించి అదుకోవాలని, పెన్షన్ సౌకర్యం, భీమా సౌకర్యం కల్పించాలని విన్నవించారు. గోస్పాడు గ్రామ ప్రజలు ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా ఉందని అదుకోవాలని, ఈ పథకం కింద 600 ఎకరాలు పొలం సాగుబడిలో ఉండేదని నేడు ఆభూములు బీడుగా మారాయని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈసమస్యలన్నింటిని టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత పరిష్కరిస్తానని హామిఇచ్చారు. కానాల గ్రామంలో చుట్టుపక్కల గ్రామాల రైతులతో రైతుసమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటామని హామిఇచ్చారు. అనంతరం తెళ్ళపూరి రాయపాడు గ్రామాల మీదుగా బనగానపల్లె నియోజకవర్గానికి తరలివెళ్లారు. ఈసందరభంగా నంద్యాల నియోజకవర్గ ఇంచార్జ్ భూమా బ్రహ్మనందరెడ్డి వీడ్కోలు ఇచ్చిన బనగానపల్లె టిడిపి ఇంచార్జ్ బిసి జనార్ధన్‌రెడ్డి నారా లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు.

# 'ఎండలు బాబాయ్ .. ఎండలు ..'

**- అధికమవుతున్న సూర్యప్రతాపం-బెంబెలెత్తుతున్న ప్రజలు**

**కొలిమిగుండ్ల, మే 18, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ఎండల తీవ్రత రోజురోజుకు అమాంతం పెరిగి నిప్పుల కొలిమిలా మారుతోంది. ఉదయం నుండే భగ భగ మండుతున్న భానుడి దెబ్బకు ప్రజలు విలవిల లాడుతున్నారు. మరోవైపు తీవ్రమైన వడగాల్పుల తాకిడి బయట తిరగాల ంటేనే భయపడేలా చేస్తోంది. దీంతో ఇవేమి ఎండలు బాబోయ్ .. బయట తిరగలేక పోతున్నాం .. ఇంట్లోను ఉండలేక పోతున్నాం .. ఏసిలు, కూలర్లు ఎన్నివున్నా కాసేపటికే వేడి వాతావరణం .. చల్లని చెట్ల నీడల కోసం పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంటోంది అంటూ వివిధ వర్గాల ప్రజలు వాపోతున్నారు. రోజురోజుకి ఉమ్మడి జిల్లాల్లో సూర్యప్రతాపం అధికమవుతుండడంతో ప్రజలు బయటికి వెళ్ళాలంటేనే భయపడిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. గత నాలుగు రోజులుగా రాష్ట్రంలోనే కర్నూలు, అనంతపురం జిల్లాల్లో అత్యధికంగా ఎండలు నమోదు అవుతుండడం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. గురువారం ఎండ తీవ్రత 43డిగ్రీలకు పైగా చేరుకోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. చిన్న పిల్లలు, వృద్దులు బయట తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు వాపోతున్నారు. మరోవైపు బనగానపల్లె, కొలిమిగుండ్ల, అవుకు, బేతంచర్ల తదితర మండలాలు మైనింగ్ ప్రాంతాలు కావడంతో మరింత ఎండ తీవ్రత అధికంగా మారి సెగలు కక్కుతోంది. గత వారం రోజులుగా సరాసరి 43డిగ్రీలకు పైగా ఎండవేడిమి నమోదవుతోంది. దీంతో చిన్నపిల్లలు, వృద్దులు ఎండ వేడిమికి చర్మవ్యాధులకు గురవుతున్నారు. ఉదయం 8గంటల నుండే సూర్య భగవానుడు భగభగ మండుతూ తన ప్రతాపాన్ని వెళ్ళగక్కుతున్నాడు. సాయంత్రం 5గంటలు దాటినా భానుడు శాంతించక పోవడంతో వీధులన్నీ వెలవెల పోతున్నాయి. ఇంకోవైపు అవసరం వున్నా ప్రజలు ప్రయాణం చేయాలంటే భయపడిపోతూ ఇంటికే పరిమితమవుతున్నారు. మండలకేంద్రమైన కొలిమిగుండ్ల ఆర్‌టిసి బస్టాండు మూడు జిల్లాల సరిహద్దు బస్టాండుగా నిత్యం ప్రయాణికులతో బిజిబిజిగా వుంటుంది. అయితే గత కొద్ది రోజుల నుండి మండుతున్న ఎండల ధాటికి ఖాళీగా దర్శనమిస్తోంది. మరోవైపు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బెలుంగుహలపై కూడా ఎండల ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. వరుస సెలవులు నెలకొన్నా సందర్శకుల తాకిడి తగ్గినట్లు పెర్కొంటున్నారు. మరోవైపు ఉపాధి కూళీల పరిస్థితి ఎండల ధాటికి దయనీయాంగా మారింది.

## జగనన్న పథకాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారు

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**గూడూరు, మే 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న పథకాలకు ప్రజలు ఆకర్సితులవుతున్నారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. గురువారం గూడూరు మండలం జలైకల్లు గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికి తిరగి ప్రభుత్వ అందజేస్తున్న పథకాల అమలుగురించి ప్రజలను అడిగితెలుసుకున్నారు. అయితే వైకాపా ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు బురదజల్లే పనులకు పూనుకుంటున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ జగనన్న పరిష్కరించారని,జగనన్న పథకాలకు ప్రజలంతా ఆకర్సితులవుతున్నారని చెప్పారు. తెలుగు దేశం పార్టీ నేతలు అధికారం కోసం ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. తమ పార్టీపై ప్రజలు చూపుతున్న ఆదరణలతో వచ్చే ఎన్నికల్లో వెకాపా మరోసారి విజయం సాధించి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అవుతాడని అన్నారు. అనంతరం ఆయన గ్రామంలో ప్రజలకు ఇంకా ఎవైన సమస్యలు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈయన వెంట సర్పంచ్ విద్యావతి,వైకాపా నాయకులు దామోదరరెడ్డి,లక్ష్మీకాంతరెడ్డి,గూడూరు నగర పంచాయతీ వైఎస్ చైర్మన్ లక్ష్మన్న,గూడూరు,సి.బెళగల్ జడ్పీటీసీ సభ్యులు మౌలాలి,గిరిజోన్, ఎంపిడివో మాదవీలత,ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సన తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి జాతీయరహదారి చెక్‌పోస్టు క్రాస్‌రోడ్‌లో పెరుగుతున్న ప్రమాదాలు

-పదుల సంఖ్యలో ప్రాణాలు కొల్పోయిన వైనం...

-వేగంగా వస్తున్న వాహనదారులకు స్పీడ్ బ్రేకర్లు కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయా...?

-సంబంధిత అధికారులు తగుచర్యలు తీసుకోక పోవడమే కారణమా...?

-జాతీయరహదారిపై రాళ్లు తొలగించని కారణంగా ఇటీవలె మామిడికాయల వాహనం బోల్తా



**వెల్దుర్తి,మే18,ప్రభాతవార్త :** వెల్దుర్తి జాతీయరహదారి చెక్‌పోస్టు క్రాస్‌రోడ్‌లో డోన్ నుంచి కర్నూలు వైపున ప్రమాదాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి.ఇదే స్పాట్‌లో పదుల సంఖ్యలో వాహనదారులు,ప్రయాణికులు ప్రాణాలు కొల్పోయారు.బెంగుళూరు వైపున నుంచి హైదరాబాద్ వైపుకు వేగంగా వస్తున్న వాహనాలకు స్పీడ్ బ్రేకర్లు కనబడక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయో అధికారులకే తెలియాలి.హెచ్చరికల బోర్డులు,స్పీడ్‌బ్రేకర్లకు రేడియం వేయిస్తే ప్రమాదాలు తగ్గుతాయని వాహనదారులు అంటున్నారు.ప్రజలు ,ప్రయాణికులు,వాహనదారులు మృత్యువాత పడుతున్న అధికారులు స్పందించలేరా అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.ఇటీవల జాతీయరహదారిపై రాళ్ల డివైడర్ ప్రక్కన అలాగే ఇప్పటికి దర్శనమిస్తున్నాయి.రాత్రివేళల్లో ఈ రాళ్ల కనపడక పోవడంతో వాటిపైకి ఎక్కి ఇటీవలె మామిడి కాయల వాహనం సైతం బోల్తాపడింది.అయితే ప్రాణనష్టం జరుగలేదు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకొని ప్రమాదాలు జరుగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

### యర్రగుంట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో

## నాడే నేడు పనుల పరిశీలన

- జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ

**శిరివెళ్ల, మే 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో నాడు నేడు పనులను గురువారం జిల్లా విద్యాశాఖాధికారిని అనురాధ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే మండల కేంద్రంలోని శిరివెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల రెమిడియల్ క్లాసులను పరిశీలించి సప్లమెంటరీలో అందరు పాస్ కావాలని అందుకు అనుగుణంగా ప్లాన్ ప్రకారం చదవాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం యర్రగుంట్ల జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించి అక్కడ జరుగుతున్న నాడు నేడు పనులను రెమిడియల్ క్లాసులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మండలంలోని మిగతా నాడు నేడు ఫేస్-2 పాఠశాలల్లో పది అంశాల పనులను



జూన్ 12లోగ పూర్తిచేయాలని పదవతరగతి ఫెయిల్ అయిన విద్యార్థులందరు ఉతీర్ణులయ్యేవిధంగా ప్రణాళికతో క్లాసులు నిర్వహించాలని అదేశించారు. డిఇఓతో పాటు అలాస్కో రఘురామ్‌రెడ్డి, సిసి రమేష్, పిఇటిలు, పార్ట్‌టైమ్ ఇన్‌స్పెక్టరు, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మైనరు బాలికను పెళ్లి చేసుకునేందుకు కిడ్నాప్ - సిఐ



**కోవెలకుంట్ల,మే 18,ప్రభాతవార్త :** వైసవి సెలవులు కావడము తెలిసిన వ్యక్తులు కావడముతో నమాజ్ నేర్చుకోవడానికి వెల్లగా అక్కడ 53 సంత్సరాల ఇమామ్ వుశేని మైనరు బాలికకు మాయ మాటలు చెప్పి రిజ్వానా అనే మైనరు బాలికను పెళ్లి చేసుకోవడానికవ ఎత్తుకెళ్లాడని సిఐ నారాయణరెడ్డి చెప్పారు. అయన తెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్ల పట్టణంలోని నాగుల కట్ల వీదిలో నివాసముండే ఇమాం వుశేని కొడలు వద్దకు రిజ్వాన,అసియిలు నమాజ్ చేర్చుకునేందుకు వెళ్లేవారని చెప్పారు అలాగే స్కూల్లో కబడ్డీ పోటీలు జరుగుతుండగా అక్కడకు కిడ్నాపరు అటో డ్రైవరు కావడ ఉ రిజ్వానను రోజు తీసుకుని వెళ్లుతూ అ బాలికలను తన మాయలో పడవేశాడని చెప్పారు.దీనితో నిన్నుపెళ్లి చేసకుంటాను వేరోక చోటకు పోదామని చెప్పాగా మా చెల్లి వస్తే నేను వస్తాయని చెప్పగా చెల్లిని కూడా తీసుకుని పోదామని మాయమాటలు చెప్పిమంగళవారము మద్యహ్నము బట్టలు సర్దుకుని తీసుకుని పోయాడని చెప్పారు. రాత్రి వరకు పిల్లలు ఇంటికి రాక పోవడముతో రిజ్వానా తల్లిదండ్రలు పోలీసులకు పిర్యాదు చేశారు అతని కిడ్నాప్ కేసు నమోదు యస్ వెంకటరెడ్డిరంగ ప్రవేశము చేయించామని చెప్పారు పిల్లలును ఎత్తుకెళ్లిన కిడ్నాపరు సెల్ పోన్ అప్ చేయకె పోవమడుతో వాడిని చాకచక్యముగా పట్టుకున్నామని చెప్పారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ ద్వారా గుంటూరు అక్కడి వైజాగ్ కు చేరుకోగా సిగ్నల్స్ ద్వారా రైల్వే పోలీసులకు సమాచారము అందించామని అక్కడ వారి సహాయంతో ముద్దాయిన పట్టుకున్నామని చెప్పారు.పిల్లలను తల్లిదద్రులను అప్పగించామని చెప్పారు.అతనిపై కిడ్నాప్ కేసుతో పాటు పోక్సు కేసు కూడా నమోదు చేశామని చెప్పారు. అయితే 11,12,13,14 సంవత్సరాల అడపిల్లల విషయం తల్లిదండ్రు నిర్లక్ష్యము వహించ వద్దని వారిని తెలిసినవారే అని ఎవరిపడితే వారితో పంపవద్దని సిఐ కోరారు.ఈకార్యక్రమంలో యస్ఐ మౌళాల పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడి మృతికి సంతాపం



**చాగలమర్రి,మే18,ప్రభాత వార్త:** చాగలమర్రి పట్టణం శివాలయ వీధికి చెందిన వైసీపీ నాయకుడు కొత్తపల్లె రసూల్‌సాహెబ్(67)అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి చాగలమర్రికి చేరుకుని భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన తెలిపారు.ఆయన వెంట నివాళులర్పించిన వారిలో వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్‌బాబులాల్,మండల కోఆప్షన్ సభ్యులు జిగిగారి ఇబ్రహీం,ముల్లా ఖాదర్ బాషా,అబ్దుల్లా,గేట్ల మాబు తదితరులు ఉన్నారు.

## మట్కా బీటర్లు అరెస్ట్

- రూ.1.20 లక్షలు నగదు, నాటుసారా క్యాన్‌లు స్వాధీనం



**ఆదోనిటౌన్, మే18, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని జామియా మసీదు వెనకాల మట్కా నిర్వహిస్తున్న ముగ్గురు మట్కా బీటర్లను అదుపులోకి తీసుకున్నట్లు ఆదోని వన్‌టౌన్ సీఐ విక్రమసింహా గురువారం విలేకరులకు తెలిపారు. చందాసాహెబ్ దర్గా వద్ద నివాసం ఉండే ఇస్మాయిల్, చౌకీమఠం నివాసి కన్నయ్య, బబ్బులమ్మ ఆలయం వద్ద నివాసముంటున్న శ్రీనివాసులను మట్కా చీటీలు, నాటుసారాయి కలిగి ఉండగా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మట్కా ఆడడానికి సేకరించిన రూ.1,20,000 డబ్బులను, 15 లీటర్ల నాటుసారాయి క్యాన్‌లను స్వాధీనం చేసుకుని, వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. మట్కా డబ్బులను వీరి నుంచి సేకరించే ఎస్కేడీ కాలనీకి చెందిన ఇక్బాల్ పరారీలో ఉన్నాడని చెప్పారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, కర్ణాటక మద్యం రవాణా, క్రికెట్ బెట్టింగ్ వంటి వాటికి పాల్పడే వారి వివరాలను ప్రజలు 9121101135 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం తెలిసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది రంగస్వామి, హెడ్‌కానిస్టేబుల్ మద్దిలేటి, సుధీర్, మధు, వెంకటేష్, ముస్తాక్‌లు పాల్గొన్నారు.

## లోకేష్‌కు నంద్యాల్లో ఎంఆర్ఐ స్కానింగ్

- 50 రోజులుగా కుడిభుజం నొప్పితో పాదయాత్ర



**నంద్యాల విద్య, మే 18, ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రలో నారా లోకేష్ గురువారం 103 రోజుల పాదయాత్రలో 1300 కిలోమీటర్ల మైలు రాయిని చేరుకున్నారు. అయితే గత 50 రోజుల క్రితం ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించిన సందర్భంగా భారీగా తరలివచ్చినప్రజలు ప్రజలు కార్యకర్తల తోపులాటలో నారా లోకేష్ కుడిభుజానికి గాయమైంది. అప్పటి నుంచి నొప్పితో బాధపడుతూనే పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఫిజియోథెరిపి డాక్టర్ల సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకున్నా నొప్పి తగ్గలేదు దీంతో గురువారం నంద్యాల పద్మావతీనగర్‌లో ఉన్న ఓ ప్రైవేట్ ఎంఆర్ఐ సెంటర్‌లో కుడిభుజానికి ఎంఆర్ఐ స్కాన్ చేశారు. 50 రోజులు దాటినప్పటికి నొప్పి తగ్గకపోవడంతో ఈ స్కానింగ్‌అవసరమైంది. నిత్యం నడకయాత్రలో అలసట లేకుండా పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ ఈస్కానింగ్ అవసరమైందని వైద్యులు తెలుపుతున్నారు. 100 రోజుల పాదయాత్రలో తల్లినారా భువనేశ్వరీ పాదయాత్రలో పాల్గొని ఉత్సాహం కల్పించారు. వైద్యుల సూచనల మేరకు నొప్పి తగ్గకపోవడంతో స్కానింగ్ అవసరమైంది. ప్రజలు కార్యకర్తలతో నిత్యం కరచాలనం చేయడంతో ఆ నొప్పి ఇంకా ఎక్కువైందని అయినప్పటికి నొప్పిన భరించి బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు, అభిమానులకు, కార్యకర్తలకు కరచాలనం ఇస్తునే ఉన్నారు. ఉత్సాహభరితంగ సాగుతున్న ఈపాదయాత్రాలో స్కానింగ్‌తో కొంత నొప్పి తగ్గే అవకాశం ఉందని వైద్యులు సూచనలతో పాదయాత్ర ప్రారంభించారు.

## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే శిల్పా



**బండిఆత్మకూరు, మే 18, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు గ్రామంలో 101వ రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రారంభించారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వారు అన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి స్థానిక నాయకులు మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, రాజంరెడ్డి సుజాతమ్మ, ఉపసర్పంచ్ అవుటాల నాగేశ్వర్‌రెడ్డిలు ఘనంగ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి లబ్దిదారులకు సంక్షేమ కరపత్రాలు పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లు అన్నారు. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వం అని ఈ ప్రభుత్వం చేతుల ప్రభుత్వం అని కులమత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రిది అన్నారు. ఎపిఎస్‌డిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి మాట్లాడుతూ రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను స్థంబాలు త్వరగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని ఎఈకి తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సంధ్యరాణి, ఎంపీపీ దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎపీఎస్‌పిడిసిఎల్ శశికళారెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ పుల్లారెడ్డి, మండల కో అప్షన్ సభ్యులు జమాల్, యువనాయకులు దీలీప్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్, ఉప సర్పంచ్ రామలింగేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు.